# తెలంగాణ లెజెండ్

THE VOICE OF THE TELANGANA

(ది వాయిస్ ఆఫ్ ది తెలంగాణ)....

తెలుగు దినపత్రిక

మహబూబ్ నగర్ | సంపుటి : 8 సంచిక : 115 | శుక్రవారం, నవంబర్ 14, 2025 | పేజీలు : 8 వెల : 2/-


# పెట్టుబడులకు గమ్యస్థానంగా హైదరాబాద్

- వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ
- ఇక్కడ పెట్టుబడులకు భద్రతకు ప్రభుత్వం హామీ
- అధికారంలో ఎవరున్నా వన్నె తగ్గని హైదరాబాద్ బ్రాండ్
- ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటుకు హైదరాబాద్ అనుకూలం
- హైదరాబాద్‌లో రోడ్లకు ప్రముఖ కంపెనీల పేర్లు
- ఢిల్లీ అమెరికన్- ఇండియా సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి




**న్యూఢిల్లీ, ప్రజాదర్బార్ :**

అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, భద్రతకు ఎటువంటి ఢోకా లేకుండా భౌగోళికంగా కేంద్ర స్థానంలో హైదరాబాద్ ఉందని ముఖ్యమంత్రి సిఎం రేవంతి రెడ్డి అన్నారు. భారతదేశంలో పెట్టుబడులకు హైదరాబాద్ ముఖ ద్వారమని సీఎం తెలిపారు. జీసీసీలకు గ్యమస్థానంగా ఉన్న హైదరాబాద్‌లో పెట్టుబడులకు ముందుకు రావాలని సీఎం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటుతో ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ముఖ్యమంత్రి అన్నారు. ఢిల్లిలో గురువారం జరిగిన అమెరికా సంయుక్త రాష్ట్రాలు-భారతదేశం వ్యూహాత్మక భాగస్వామ్య సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. తెలంగాణలో గత 35 ఏళ్లుగా కాంగ్రెస్‌తో పాటు అనేక పార్టీలు ప్రభుత్వాలకు సారథ్యం వహించినా పెట్టుబడులకు, పెట్టుబడిదారులకు అందరూ మద్దతుగా నిలిచారని ముఖ్యమంత్రి వివరించారు. మహిళా సాధికారిత, నాణ్యమైన విద్య, యువతకు నైపుణ్య శిక్షణ, పట్టణాభివృద్ధితో పాటు మెరుగైన వసతులు, అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రథమ ప్రాధాన్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. గత 23 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

⏭ తరువాయి 2లో..



# నరాలు తెగే ఉత్కంఠ...

**హైదరాబాద్, తెలంగాణ లెజెండ్, 13 నవంబర్ :**


ప్రధాన రాజకీయ పార్టీలు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్ కు సమయం ఆసన్నమైంది. అందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఒకటో నెంబర్ పోలింగ్ బూత్ షేక్ పేట డివిజన్ నుంచి ప్రారంభమై ఎర్రగడ్డ డివిజన్‌తో కౌంటింగ్ ముగియనుంది. పోలింగ్ పూర్తైన తర్వాత భారీ భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచారు. ఈరోజు ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమై మధ్యాహ్నం 1 గంటకు ముగిసే అవకాశం ఉంది. నియోజకవర్గంలో మొత్తం 407 పోలింగ్ స్టేషన్లు ఉండగా 42 టేబుళ్లు ఏర్పాటు చేశారు. మొత్తం 10 రౌండ్స్‌లో పూర్తి ఫలితాలు తేలనున్నాయి. ఒక్కో టేబుల్ దగ్గర ముగ్గురు అధికారులు కౌంటింగ్‌లో పాల్గొననున్నారు. అభ్యర్థులు, వారి ఏజెంట్స్ సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ నుంచి ఈవీఎంలను తీసుకువచ్చి కౌంటింగ్ ప్రక్రియ స్టార్ట్ చేయనున్నారు. ఈ ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్స్ ఒక్కటి కూడా రాలేదు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లు లేకపోవడంతో ముందుగా హోమ్ ఓటింగ్ ఓట్లు లెక్కించనున్నారు. కౌంటింగ్ దగ్గర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కో రౌండ్ పూర్తైన వెంటనే ఎన్నికల కమీషన్ వెబ్ సైట్‌లో ఫలితాన్ని అప్ లోడ్ చేయనున్నారు.

# ఈనెల 20న పాత వస్తువులు, ఫర్నిచర్ వేలంపాట

## సద్వినియోగం చేసుకోవాలని సూచించిన జిల్లా కన్స్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్

**మహబూబ్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కన్స్యూమర్ కమిషన్ కార్యాలయంలో పాత వస్తువులు, ఫర్నిచర్ లకు ఈనెల 20వ తేదీన వేలంపాట నిర్వహిస్తున్నట్లు జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో చేర్స్, కంప్యూటర్స్, కంప్యూటర్ టేబుల్స్, ఎయిర్ కూలర్స్, ఏసీలు, జిరాక్స్ మిషన్, ప్రింటర్స్ తదితర వస్తువులను వేలం వేయనున్నట్లు వెల్లడించారు. మధ్యాహ్నం రెండున్నర గంటలకు పాత కలెక్టరేట్ కాంపౌండ్ సమీపంలో ఉన్న కన్స్యూమర్ కమిషన్ కార్యాలయంలో ఈ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తిగలవారు ఈ వేలం పాటలో నిర్దేశించిన నియమాలను పాటించి వేలంలో పాల్గొనాలని సూచించారు.



OFFICE OF THE DISTRICT CONSUMER COMMISSION, MAHABUBNAGAR

AUCTION NOTICE

It is hereby informed that this Commission is going to condemn the damaged and unserviceable articles/furniture and Office equipment, the list is given below:-

| Sl.No. | Description of the Items | No. Of Articles |
|---|---|---|
| 1 | Black Chairs | 12 Nos. |
| 2 | S-Type Chairs | 23 " |
| 3 | Air Coolers | 3 " |
| 4 | Computers | 5 " |
| 5 | Computer tables | 2 " |
| 6 | Wheel Chairs | 8 " |
| 7 | Benchs | 3 " |
| 8 | Type machine | 1 " |
| 9 | A.C. set | 1 " |
| 10 | Inverter set | 2 " |
| 11 | Xerox Machine | 1 " |
| 12 | Key boards (computer) | 2 " |
| 13 | Printers | 4 " |
| 14 | Batteries | 2 " |
| 15 | Scanner | 1 " |

Therefore, the interested bidders may appear in person and after due examination of the old furniture, office equipment, Computer peripherals and scrap on 20-11-2025 at 2:30 p.m., in the premises of District Consumer Disputes Redressal Commission, Old Collectorate compound, at Mahabubnagar and are hereby called for providing sealed quotations for the same.

For further details contact number 08542-245633.

Date:11-11-2025
Mahabubnagr.

Dis. No. 654/2025
dt. 11.11.2025

PRESIDENT
President
District Consumer Disputes Redressal Commission
Mahabubnagar

# లేఅవుట్లు, ఇంటి నిర్మాణాల పర్మిషన్ కోసం ఎన్నో తంటాలు..!

- హెచ్‌ఎండిఏ పరిధిలోకి వెళ్లిన తర్వాత పర్మిషన్ ఎవరు ఇవ్వడం లేదు
- సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి
- బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి.చెన్నారెడ్డి



**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

వెంచర్ లేఅవుట్లు, ఇంటి నిర్మాణం ఎంత చిన్నదైనా.. పెద్దదైనా నిర్మాణం చేపట్టాలంటే అధికారుల అనుమతి కోసం నెలలు, సంవత్సరాల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని, దీంతో బాలానగర్ మండల ప్రజలు, రియల్ వ్యాపారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జి. చెన్నారెడ్డి వాపోయారు. నిబంధనల ప్రకారం లేఅవుట్లు, ఇంటి నిర్మాణానికి ముందే దరఖాస్తు చేసుకున్నప్పటికీ సంబంధిత శాఖల నుండి అనుమతులు రావడంలేదని పేర్కొంటున్నారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శులను ప్రశ్నిస్తే తమ పరిధిలో లేదని జవాబు ఇస్తున్నారని తెలిపారు. గతంలో డిటిసిపి కంటే హెచ్‌ఎండిఏ పరిధిలోకి వెళ్లిన తర్వాత పర్మిషన్ క్లిష్టంగా మారిందని అంటున్నారు. వాస్తవానికి పంచాయతీ కార్యదర్శి, మండల రెవెన్యూ అధికారి, ఇరిగేషన్ శాఖల అధికారుల నుంచి అప్రూవల్ వస్తేనే పర్మిషన్ లభిస్తుందని, అధికారులకు లాగిన్ కావడంలేదని అధికారులు పేర్కొంటున్నారని అన్నారు. ప్లాట్లను కొనుగోలు చేసి తమ సొంతింటి కలను సాకారం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారని, ఇంటి నిర్మాణ అనుమతుల కోసం నెలల తరబడి ఎదురు చూసినా అధికారులు ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులు, ప్రభుత్వం స్పందించి పర్మిషన్ సులభతరం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెన్నారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నారు.

# కట్ట సంతోష్ జన్మదిన వేడుకల సందర్భంగా అన్నదానం



**జడ్చర్ల తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

రాజాపూర్ మండలం తిరుమలపూర్ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త కట్ట సంతోష్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు జన్మదినం సందర్భంగా జడ్చర్లలోని సత్యేశ్వరా అనాధ ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించినట్లు తెలిపారు. గుడి, బడి, నిరుపేదల పెళ్లిళ్లకు, సమాజ సేవ, సహాయం తప్ప ప్రతిఫలం ఆశించని వ్యక్తి ఎన్నో అన్నదాన కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ వింగ్ అధ్యక్షుడు వెంకటేష్, పార్టీ మండల నాయకులు చుక్క మల్లయ్య, అనిరుద్ చారి, చుక్క మల్లేష్, గుడ్ల శ్రీశైలం, మాలగాల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

## షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

### హాజిపల్లికి చెందిన కృష్ణవేణికి రూ.3. 20 లక్షల విలువ గల ఎల్.ఓ.సీ అందజేత



**షాద్‌నగర్, తెలంగాణ లెజెండ్, 13 నవంబర్ :**

ఫరూఖ్ నగర్ మండలంలం హాజిపల్లికి చెందిన కృష్ణవేణి 3లక్షల 10వేల రూపాయల విలువ గల ఎల్.ఓ.సీని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వెంటనే స్పందించి తమకు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఎల్ఓసిని అందించిన ఎమ్మెల్యేకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్యశ్రీలో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్వవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హాజపల్లి సీనియర్ నాయకుడు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదల

2

## డాక్టర్ షాహీన్ వ్యవహారంపై కుటుంబం ఆశ్చర్యం

- ఇంతకాలం తమకు ఎలాంటి అనుమానం లేదన్న తండ్రి
- కుటుంబం లక్నోలో ఉంటుండగా పోలీసుల విచారణ
- ఆమె గురించి తనకు పెద్దగా తెలియదన్న మాజీ భర్త